PRGI Reg No. TGTEL/25/A0555

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :105 | పేజీలు : 8 | వెల రూ.5 | బుధవారం. 28.10.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్

Published From Rangareddy

Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED

ప్రభాత సూర్యుడు

www.prabhathasuryudu.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

prabhathasuryudueditor@gmail.com

https://youtube.com/@PrabhathaSuryuduNews

70326 93467


WANTED REPORTERS

తెలంగాణకు పెట్టుబడులపై ఫోకస్..

గ్లోబల్ సమ్మిట్‌తో రేవంత్ సర్కార్ భారీ ప్లాన్!



హైదరాబాద్,ప్రభాత సూర్యుడు రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ -2026ను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో భాగంగానే ఈ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ఈ సమ్మిట్‌కు 550కు పైగా దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలకు ఆహ్వానాలను అందించారు. అక్టోబరు 29వ తేదీన న్యూఢిల్లీలో గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్ జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. వివిధ దేశాల రాయబారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించనున్నారు.తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా గ్లోబల్ సమ్మిట్‌ను రేవంత్ సర్కార్ నిర్వహించనుంది. ప్రధాన సమ్మిట్‌కు 1,500కు పైగా కంపెనీలు, సంస్థల ప్రతినిధులకు ఆహ్వానాలను అందించనున్నారు. ఇప్పటికే చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ రోడ్‌షోలు నిర్వహించిన విషయం తెలిసిందే. రక్షణ, ఏరోస్పేస్ రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు వందకు పైగా కంపెనీలు, సంస్థలకు ఆహ్వానాలను అందించనున్నారు. ఫ్యూచర్ సిటీలో 25 సెక్టార్లుగా ప్రధాన సమ్మిట్ వేదికను విభజించారు. ప్లీనరీలు, సెమినార్లు, చర్చలు, ఒప్పందాల కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ ప్రతినిధుల కోసం రవాణా, వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ప్రతినిధికి సమన్వయ బాధ్యతల కోసం సీనియర్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నారు. ఈ ఏర్పాట్లన్నీ నిర్దీత గడువులోగా పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు జారీ చేశారు. యువతకు విస్తృత ఉపాధి అవకాశాల కల్పనే ఈ సమ్మిట్ ప్రధాన లక్ష్యమని సీఎస్ సంజయ్ జాజు పేర్కొన్నారు.



- ఆయుర్వేద వారసత్వ పరిరక్షణకు పిలుపు
- శాస్త్రీయ పరిశోధనలతో మరింత బలోపేతం
- ధన్వంతరి మహాయాగంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు

ఆరోగ్యమే నిజమైన సంపద

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు

ఆరోగ్యమే మానవ జీవితంలో అత్యంత విలువైన సంపదని, భారతీయ ఆయుర్వేద వారసత్వాన్ని పరిరక్షిస్తూనే శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. కేరళలోని కనక్కూర్ శ్రీ ధన్వంతరి ఆలయంలో నిర్వహిస్తున్న ధన్వంతరి మహాయాగానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణ, ఆయుర్వేద ప్రాధాన్యం, ప్రజారోగ్యం, సామాజిక బాధ్యతలపై ప్రసంగించారు. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు లేకపోవడం మాత్రమే కాదని, శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, భావోద్వేగ స్థిరత్వం, సంతృప్తికరమైన జీవనం కూడా అందులో భాగమేనని భట్టి విక్రమార్క అన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిళ్లను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ధన్‌తేరస్‌ను బంగారం కొనుగోలు చేసే పర్వదినంగానే కాకుండా, ధన్వంతరి జయంతిగా దాని అసలైన ప్రాముఖ్యతతో గుర్తించాలని పేర్కొన్నారు. పాలసముద్ర మథనంలో అమృత కలశంతో ఆవిర్భవించిన దేవతల వైద్యుడు భగవాన్ ధన్వంతరి ఆరోగ్యానికి, జీవరక్షణకు ప్రతీకగా నిలుస్తారని వివరించారు. ధన్వంతరిని ఆరాధించడం వ్యక్తిగత ఆరోగ్యంతోపాటు కుటుంబ, సమాజ శ్రేయస్సును ఆకాంక్షించడమేనని అన్నారు.

ఆయుర్వేదంలో కేరళకు ప్రత్యేక గుర్తింపు

భారతీయ వైద్య వారసత్వంలో ఆయుర్వేదానికి విశిష్ట స్థానం ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఔషధ మొక్కలపై సంప్రదాయ పరిజ్ఞానం, ప్రత్యేక చికిత్సా విధానాలతో కేరళ ఆయుర్వేద రంగంలో దేశవిదేశాల్లో గుర్తింపు పొందిందని తెలిపారు. కనక్కూర్ శ్రీ ధన్వంతరి ఆలయంలో 11 రోజులపాటు నిర్వహిస్తున్న మహాయాగం ఆరోగ్య ప్రాధాన్యాన్ని, భారతీయ వైద్య సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అన్నారు. వ్యాధుల చికిత్సతోపాటు వాటి నివారణ, సమతుల్య జీవనశైలి, సరైన ఆహారం, ప్రకృతితో సామరస్యంగా జీవించడం వంటి అంశాలకు సంప్రదాయ వైద్య విధానాలు ప్రాధాన్యం ఇచ్చాయని గుర్తుచేశారు. అయితే ఆయుర్వేదాన్ని బాధ్యతాయుతంగా ఆచరిస్తూ, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించాలని సూచించారు. రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ప్రజారోగ్యమే అభివృద్ధికి పునాది

ప్రజల ఆరోగ్యం, సంక్షేమం అభివృద్ధి విధానాల్లో ప్రధాన ప్రాధాన్యం పొందాలని భట్టి విక్రమార్క అన్నారు. ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య విద్య, పరిశోధన, వ్యాధుల నివారణ, ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలకు నిరంతర పెట్టుబడులు అవసరమని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారికి, వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాల పట్ల సానుభూతితో వ్యవహరించాలని సూచించారు. ప్రాణాలను కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న వైద్యులు, పరిశోధకులు, ఆరోగ్య కార్యకర్తల సేవలను గౌరవించాలని అన్నారు. మన్నత్తు పద్మనాభన్, శ్రీ నారాయణ గురు, అయ్యంకాళి వంటి సామాజిక సంస్కర్తలు సమాజంలో జ్ఞానాన్ని విస్తరించేందుకు, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించేలా కృషి చేశారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. నాయర్ సర్వీస్ సొసైటీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

రాష్ట్రపతి, ప్రధానిలతో గవర్నర్ భేటీ

న్యూఢిల్లీ, హైదరాబాద్, ప్రభాత సూర్యుడుతెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సోమవారం తన సతీమణి జానకి శుక్లాతోపాటు న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీతో గవర్నర్ సమావేశమయ్యారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వీరిద్దరూ సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, పాలనాపరమైన అంశాలను ప్రధానికి వివరించారు.



నవంబర్ 5న కరీంనగర్‌లో బీజేపీ 'మహా ర్యాలీ': బండి సంజయ్



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు 'సర్' ప్రక్రియపై కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీ శక్తులతో కలిసి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఈ కుట్రలను ప్రజలకు వివరించడంతోపాటు ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా నవంబర్ 5న కరీంనగర్‌లో వేలాది మందితో బీజేపీ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 'లోక్‌తంత్ర బచావో -- అరాచకత హఠావో' (ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం -- అరాచకత్వాన్ని అంతం చేద్దాం) పేరుతో ఈ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుతోపాటు జాతీయ స్థాయి నేతలు కూడా పాల్గొంటారని వెల్లడించారు. దేశమంతా చర్చ జరిగేలా వినూత్న రీతిలో ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. ఈరోజు కరీంనగర్?లోని శుభమంగళ కన్వెన్షన్?లో జరిగిన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.

దక్షిణ తమిళనాడులో తుఫాను బీభత్సం

చెన్నై, ప్రభాత సూర్యుడు బంగాళాఖాతంలో ఏర్పడిన ఆర్నబ్ తుఫాను ప్రభావంతో దక్షిణ తమిళనాడును వర్షాలు ముంచెత్తాయి. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు, నీలగిరి, దిండుగల్, కళ్లకుర్చి, మైలాడుదురై, రామనాథపురం జిల్లాల్లో భారీ వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. కోయంబత్తూరులోని పలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరగా, ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక పర్యాటక ప్రాంతమైన నీలగిరి జిల్లాలో భారీ వర్షాల వల్ల 65 చోట్ల మట్టిచరియలు విరిగిపడ్డాయి. దీంతో పలు మార్గాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఊటీకొండ రైలు మార్గంపైనా బండరాళ్లు పడడంతో రైలు సర్వీసును ఈ నెల 29వ తేదీ వరకు నిలిపేశారు. ఇక దిండుగల్ జిల్లా కొడైకెనాల్ పర్యాటక ప్రాంతంలోనూ మూడు రోజులుగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షానికి తోడు ఘాట్ రోడ్డులో మట్టిచరియలు, రాళ్లు విరిగిపడడంతో వాహనాల రాకపోకల్ని పూర్తిగా నిలిపివేశారు. వందలాది వృక్షాలు నేలకూలడంతో పలు చోట్ల విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. భారీ వర్షాల వల్ల గోడలు కూలి, నీటి గుంటల్లో మునిగి, విద్యుదాఘాతానికి గురై రాష్ట్రంలో 14 మంది మృతి చెందినట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కేపీ సెంగోట్టయ్యన్ ప్రకటించారు. ఒక్క దిండుగల్ జిల్లాలోనే ఆరుగురు మరణించినట్లు తెలిపారు.



తెలంగాణలో 1.90 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు: పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు బీసీ సంక్షేమ శాఖ, విద్యా నిధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ వంగళవారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీ సంక్షేమ వసతి గృహాల అమలులో పారదర్శకత, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. 38 బీసీ ఆత్మగౌరవ భవనాల జీవోల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. డిసెంబర్ 9న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీకి కార్యాచరణ చేపట్టాలని, కుట్టు మిషన్ల పథకానికి 4.80 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. 1.90 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. తెలంగాణలోని 327 గురుకులాల్లో 26 పాఠశాలలకే సొంత భవనాలు ఉన్నాయని, మిగిలిన 301 గురుకులాలకు సొంత భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. గురుకులాలకు అవసరమైన స్థలాల సేకరణను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. బీసీ స్టడీ సర్కిళ్లలో సంస్కరణలు, ఉద్యోగాలే లక్ష్యంగా నాణ్యమైన శిక్షణ అందించాలన్నారు. బీసీలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. బీసీ వితంతువులు, ఒంటరి మహిళలకు నైపుణ్య శిక్షణపై ప్రత్యేక కమిటీని నియమించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఆధునిక ధోబీఘాట్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు జారీ చేశారు.




పట్టభద్రుల ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి: బింగి దేవదాస్ గౌడ్



అబ్దుల్లాపూర్ మెట్ -- ప్రభాత సూర్యుడు: అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేసుకోవాలని అబ్దుల్లాపూర్ మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ బింగి దేవదాస్ గౌడ్ కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6 చివరి తేదీ కావడంతో అర్హులైన ప్రతి ఒక్కరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రజల సమస్యలను చట్టసభల్లో ప్రస్తావించే నాయకులను ఎన్నుకోవడంలో పట్టభద్రుల ఓటు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువత, ఉద్యోగులు, ఇతర అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని బింగి దేవదాస్ గౌడ్ సూచించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, నమోదు విధానం, అవసరమైన పత్రాల వివరాలను అధికారిక ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా సంబంధిత ఎన్నికల అధికారుల ద్వారా తెలుసుకోవాలని తెలిపారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాగోల్‌లో చిరుతపులి సంచారంపై ఫేక్ ఫోటో ప్రచారం తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు నమోదు





నాగోల్ -- ప్రభాత సూర్యుడు: నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆనంద్ నగర్, ఫతుల్లాగూడ ప్రాంతాల్లో చిరుతపులి సంచరిస్తోందంటూ కృత్రిమంగా రూపొందించిన ఫోటోను ప్రచారం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో స్థానికంగా భయాందోళనలు నెలకొనే పరిస్థితి ఏర్పడింది. ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి చెందిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. అనిత అక్టోబర్ 26న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అక్టోబర్ 24వ తేదీ అర్ధరాత్రి సమయంలో నాగోల్‌లోని ఆనంద్ నగర్, ఫతుల్లాగూడ ప్రాంతాల్లో భాష్యం పాఠశాల సమీపంలో చిరుతపులి సంచరిస్తోందంటూ అటవీ శాఖకు సమాచారం అందింది. దీంతో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో సచిన్ అనే వ్యక్తి చాట్‌జీపీటీ సహాయంతో చిరుతపులి ఫోటోను కృత్రిమంగా రూపొందించి తన యజమానికి పంపించినట్లు అధికారులు గుర్తించారు. అనంతరం ఆ ఫోటోను యజమాని నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు పంపించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు వ్యక్తిని మద్యం మత్తులో ఉన్న సమయంలో పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు కూడా ఫిర్యాదులో వెల్లడించారు. మరుసటి రోజు ఉదయం సంబంధిత ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు పరిశీలించగా చిరుతపులి సంచరించినట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఫోటో కృత్రిమంగా రూపొందించినదిగా గుర్తించడంతో తప్పుడు ప్రచారంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాల వల్ల ప్రజల్లో అనవసర భయాందోళనలు కలగడంతో పాటు అటవీ శాఖ, పోలీసు సిబ్బంది విలువైన సమయం వృథా అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనపై నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

బూరుగుపల్లిలో విషాదం.. బావిలో పడి యువకుడి మృతి

అంత్యక్రియలకు వచ్చి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి



ప్రభాత సూర్యుడు- సిద్ధిపేట అర్బన్ బూరుగుపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మేనత్త అంత్యక్రియలకు హాజరైన మేనల్లుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. బూరుగుపల్లి గ్రామానికి చెందిన గంగాధరి భాగ్యమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 26వ తేదీ రాత్రి 11 గంటలకు మృతి చెందారు. మరుసటి రోజు ఆమె సొంత వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. దహన సంస్కారాలు పూర్తయిన అనంతరం స్నానాలు చేసేందుకు వెళ్లిన సమయంలో మిరుదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన తరిగొప్పుల బాలరాజు పక్కనే ఉన్న బావి వద్ద ప్రమాదవశాత్తు కాలు జారి అందులో పడిపోయాడు. ఈ ఘటనలో బాలరాజు మృతి చెందాడు.సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీసు అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. బావిలో నుంచి బాలరాజు మృతదేహాన్ని వెలికితీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ ఘటనపై సంబంధిత రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నవత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.మేనత్త అంత్యక్రియలకు వచ్చి మేనల్లుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.



తెలంగాణలో ఆర్థిక సమ్మిళిత పథకాలపై ప్రత్యేక ప్రచారం

డిసెంబర్ 31 వరకు అర్హులకు బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు




హైదరాబాద్ -- ప్రభాత సూర్యుడు: తెలంగాణలో అర్హులైన పౌరులందరికీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సమ్మిళిత పథకాలను చేరువ చేసేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో 2026 అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 12,760 గ్రామ పంచాయతీలు, 136 పట్టణ స్థానిక సంస్థల్లో బ్యాంకు శాఖల ఆధ్వర్యంలో శిబిరాలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు వివిధ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు నమోదు ప్రక్రియకు సహకరిస్తున్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల్లో అర్హులకు నమోదు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద కొత్త ఖాతాలు తెరవడం, ముఖ్యంగా అత్యంత వెనుకబడిన గిరిజన తెగల కుటుంబాలకు బ్యాంకింగ్ సేవలు అందించడం కూడా ఈ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్నారు. ఇప్పటికే ఉన్న జన్ ధన్, ఇతర పొదుపు ఖాతాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావడం, రీ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయడం, పెండింగ్‌లో ఉన్న సెంట్రల్ కేవైసీ ఐడీలను రూపొందించడం, ఖాతాలు, లాకర్లకు సంబంధించిన నామినీ వివరాలను నవీకరించడం వంటి సేవలను శిబిరాల్లో అందిస్తున్నారు. డిజిటల్ బ్యాంకింగ్ వినియోగం, ఆర్థిక మోసాల నివారణ, ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. "ఆప్‌కీ పూంజీ, ఆప్‌కా అధికార్" కార్యక్రమం ద్వారా క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులపై సమాచారం అందిస్తున్నారు. అర్హులైన పీఎం-కిసాన్ లబ్ధిదారులకు కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేలా సహకరిస్తున్నారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ కన్వీనర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ సతీష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద 18 నుంచి 70 ఏళ్ల అర్హులకు ఏడాదికి రూ.20 ప్రీమియంతో ప్రమాదవశాత్తు మరణం లేదా పూర్తి వైకల్యం సంభవించినప్పుడు రూ.2 లక్షల వరకు బీమా రక్షణ లభిస్తుంది. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద 18 నుంచి 50 ఏళ్ల అర్హులకు ఏడాదికి రూ.436 ప్రీమియంతో ఏ కారణంతో మరణించినా రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ అందుతుంది. అటల్ పెన్షన్ యోజనలో అర్హత,

చందా నిబంధనలకు అనుగుణంగా 60 ఏళ్లు నిండిన తర్వాత నెలవారీ పెన్షన్ పొందవచ్చు. అర్హులైన పౌరులు సమీపంలోని బ్యాంకు శిబిరాలను సందర్శించి అవసరమైన పత్రాలతో నమోదు చేసుకోవాలని, ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సతీష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమం సమర్థంగా అమలయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థలు సహకరించాలని అధికారులు కోరారు.

తారా ఆసుపత్రిలో బాలుడి మృతిపై వైద్యశాఖ అధికారుల విచారణ

- నిబంధనల ఉల్లంఘనలు తేలితే కఠిన చర్యలు
- అవసరమైతే ఆసుపత్రి సీజ్





రంగారెడ్డి -- ప్రభాత సూర్యుడు: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి చౌరస్తాలోని తారా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో 14 ఏళ్ల బాలుడు మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించారు. ఆసుపత్రిలో సరైన వైద్యం అందకపోవడం వల్లే బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించడంతో అధికారులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) కళ్యాణ్ చక్రవర్తి ఆసుపత్రిని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించడంతో పాటు బాలుడికి అందించిన చికిత్సకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఘటనకు సంబంధించి అవసరమైన రికార్డులను పరిశీలించి, ఆసుపత్రి యాజమాన్యం నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. బాలుడి మృతి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టినట్లు వెల్లడించారు. ఆసుపత్రి తాత్కాలిక అనుమతులతోనే వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొంటూ, రికార్డుల్లో నమోదైన వైద్యులు మాత్రమే చికిత్స అందించాలని స్పష్టం చేశారు. విచారణకు సంబంధించిన వివరాలను రెండు రోజుల్లో వెల్లడిస్తామని తెలిపారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం మరియు నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు విచారణలో తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఆసుపత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. బాలుడి మృతికి గల కారణాలు, చికిత్సలో ఏవైనా లోపాలు జరిగాయా అనే అంశాలపై వైద్యశాఖ విచారణ అనంతరం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ తనిఖీల్లో డీఈఎంఓ మంజుల, మండల వైద్యాధికారి ప్రియాంక, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫైర్ ఎన్ఓసీల వ్యవహారంలో రంగారెడ్డి డీఐఈఓకు షోకాజ్ నోటీసులు

- వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశం



రంగారెడ్డి జిల్లా -- ప్రభాత సూర్యుడు: జూనియర్ కళాశాలల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు, అగ్నిమాపక భద్రతకు సంబంధించిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల (ఎన్ఓసీ) వ్యవహారంలో రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈఓ) వెంక్యా నాయక్‌కు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో అగ్నిమాపక భద్రతా నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా? కళాశాలలు సమర్పించిన ఫైర్ ఎన్ఓసీలను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించారా? అనే అంశాలపై బోర్డు దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు సమర్పించిన ఫైర్ సేఫ్టీ ధ్రువపత్రాల ప్రామాణికతపై చేపట్టిన పరిశీలనలో 65 కళాశాలలు నకిలీ ఫైర్ ఎన్ఓసీలు సమర్పించినట్లు బోర్డు వెల్లడించినట్లు సమాచారం. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు, సంబంధిత నిబంధనల అమలుపై వివరణ కోరినట్లు తెలుస్తోంది. ఇంతకుముందు హైదరాబాద్‌లోని కొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నకిలీ ఫైర్ ఎన్ఓసీలు సమర్పించాయన్న ఫిర్యాదులపైనా విచారణ ప్రారంభమైంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలకు చెందిన కళాశాలలు సమర్పించిన ధ్రువపత్రాల ప్రామాణికతను అధికారులు పరిశీలిస్తున్నారు. జూనియర్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు, ప్రవేశాల అనుమతులు కల్పించే ప్రక్రియలో అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన కీలకం కావడంతో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, రంగారెడ్డి జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా కొన్ని జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో డీఐఈఓ పాత్రపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డు షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ, విచారణలో తేలే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉండనున్నాయి.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన చేగుంట విద్యార్థినులు

అభినందించిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు





చేగుంట ప్రభాత సూర్యుడు చేగుంట, మండలం తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ SGF అండర్-19 రగ్బీ పోటీల్లో చేగుంట విద్యార్థినులు సత్తా చాటారు.తేది 21-10-2026 నాడు చేగుంటలో జరిగిన క్లస్టర్ స్థాయి అండర్-19 బాలికల 7వ SGF అండర్-19 రగ్బీ పోటీల్లో పి. రాశి, ఎన్. రక్షిత, సి.హెచ్. శ్రీజ తదితర విద్యార్థినులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అనంతరం తేది 23-10-2026 నాడు హైదరాబాద్ లో జరిగిన స్టేట్ లెవల్ 7వ SGF అండర్-19 రగ్బీ పోటీల్లో ఉత్తర తెలంగాణ జిల్లా తరపున పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు.వీరు తేది 31-10-2026 నాడు ఢిల్లీలో జరగనున్న నేషనల్ లెవల్ SGF రగ్బీ పోటీలకు ఎంపిక కావడం విశేషం.ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శ్రీ మణి సార్, శ్రీధర్ సార్, నీలేష్ గారు మరియు తరగతి ఉపాధ్యాయులు అభినందించి, జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మెదక్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు చింతల దశరథ డిమాండ్



తూప్రాన్, ప్రభాత సూర్యుడు తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు చింతల దశరథ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో నెలకొన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మెదక్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, అర్హులైన రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు ఉపశమనం కలిగించే విధంగా ప్రభుత్వం స్పందించి, వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని చింతల దశరథ కోరారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..



నారాయణ్ ఖేడ్ ప్రభాత సూర్యుడు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. హరీష్ రావు వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి కాలయాపన చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ దత్తు,దామోదర్, చంద్రకాంత్,సంగమేశ్వర్ ,ఆగమయ్య , ప్రభాకర్,రాజు, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానించిన మాజీ మంత్రి

నారాయణఖేడ్ మండలం చల్లగిద్ద తాండా,ర్యాకల్ గ్రామం నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన సుకన్య, శైలజలు ఎంబిబిఎస్ లో సీటు సాధించిన నేపథ్యంలో మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుకొని ఎంబిబిఎస్ సీట్ సాధించడం చాలా గర్వకారణమని,భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మాజీ మంత్రి, నారాయణఖే మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డిలు ఆకాంక్షించారు.

టీఆర్పీ నాయకులకు దసరా శుభాకాంక్షలు

తెలిపిన శంకరోలా సురేష్ ముదిరాజ్



మియాపూర్, అక్టోబర్ 27 ప్రభాత సూర్యుడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్‌లను శంకరోలా సురేష్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పార్టీ కార్యాలయం దగ్గర ఈ భేటీ జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ గౌడ్, కురుమూర్తి ముదిరాజ్, అంజయ్య, కొండయ్య, రవి, ప్రశాంత్, కోరేబోయిన లావణ్య, అనసూర్య, శ్వేత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం..

ప్రభుత్వం స్పందించకపోతే లక్ష మందితో హైదరాబాద్ లో భారీ నిరసన..



పటాన్చెరు,ప్రభాత సూర్యుడు పటాన్చెరు శాసనసభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి.. గజ్వేల్ లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో.. గౌరవ వేతన సాధన సభ.. నూతన రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం..ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పటాన్చెరు పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని.. సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే రాష్ట్ర రాజధాని లో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని పటాన్చెరు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన.. రాష్ట్ర స్థాయి గౌరవ వేతన సాధన సభ, రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాగనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డీలర్ల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లక్ష మందితో కలిసి రాష్ట్ర రాజధానిలో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అమలుకు సాధ్యం కానీ హామీలు ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రేషన్ డీలర్ల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, సంఘం ప్రతినిధులు, రేషన్ డీలర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వనం కోసం..మేము సైతం విసిరితే మొలకలే

సీడ్ బాల్స్ తో మొక్కల పెంపకం గ్రీనరీ పెంచడమే లక్ష్యం



నారాయణ్ ఖేడ్ ప్రభాత సూర్యుడు చెట్లను నరికివేయడంతో ఉష్ణోగ్రతలు పెరు. గుతున్నాయి. ఏటా వర్షాలు తగ్గిపోయి కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి.ఈ క్రమంలో పర్యావరణ పరిరక్షణకు మేము సైతం! అంటూ స్టూడెంట్స్ నడుంకట్టారు.సీడ్ బాల్స్ తో మొక్కలను పెంచి నేచర్ ను కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. సేవార్డం ఫౌండేషన్ నిర్వాహకుడు చంద్రశేఖర్ నేతృత్వంలో 'సీడ్-బాల్.. సేవ్ నేచర్' అనే నినాదంతో నారాయణ ఖేడ్ నియోజకవర్గ పరిధిలోని పలు సర్కారు. స్కూల్స్ స్టూడెంట్స్ సీడ్ బాల్స్ తయారీ.వాటిని అడవుల్లో విసిరే విధానంపై అవగాహన కల్పిస్తున్నారు. లైవ్ ఇన్ ఫర్ ఎవ్రీ వన్ సంస్థ ప్రతినిధుల సహకారంతో రాగి,మర్రి,జువ్వి, షమీ,తుమ్మ తదితర చెట్ల విత్తనాలను సేకరిస్తున్నారు. అలాగే ఇందులో వాడే చింత పండు నుంచి గింజలను సేకరించి స్టూడెంట్స్ ద్వారా సీడ్ బాల్స్ ను తయారు చేయిస్తున్నారు.

సీడ్ బాల్స్ తయారీ

సారవంతమైన మట్టిని సేకరించి అవసరం మేర నీటితో కలిపి ఉండలుగా కట్టాలి.సారమంత మైన మట్టి, పశువుల పేడ, వేపపిండి,విత్తనపు గింజలను చేర్చి బంతి మాదిరిగా చుట్టాలి. అలా తయారు చేసిన సీడ్ బాల్స్ ఎండలో అరబెట్టాలి,అలా రెడీచేసిన వాటిని సమీప ఆటవీ ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల్లో వానలు కురిసిన తర్వాత విసరాలి. ఇమ్ముగ తడిసిన నెలలో సీడ్ బాల్స్ లోని విత్తు మొలకెత్తి వేర్లు భూమిలోకి వెళ్తాయి.

సేవార్ధం ఫౌండేషన్

నారాయణ ఖేడ్ ప్రాంతంలో కడ్చల్, నాగర్, సంజీవన్ రావుపేట్, కృష్ణాపూర్ పరిసర ప్రాంతాల్లో అటవీప్రాంతం ఉంది. గతంలో ఇక్కడ ఫారెస్ట్ చాలా చట్టంగా ఉండడంతో చిరుత పులులు, ఇతర వన్యప్రాణులు ఉండేవి. రానురాను ఈ ప్రాంతంలో చెట్లను నరికివేయ డంతో చాలా జంతుజాలం కనుమరుగైంది. చెట్లు లేకపోవడంతో ఏటా వర్షపాతం కూడా తగ్గిపోతోంది. ఈ క్రమంలో స్టూడెంట్స్ లో సామాజికస్పృహ కలిగించడంతో పాటు అడవుల పెంపకంపై అవగాహన పెంపొం దించేందుకు సేవార్ధం ఫౌండేషన్ వారు ర్యాకల్ గవర్నమెంట్ స్కూల్ స్టూడెంట్స్ కు సేవార్ధం ఫౌండేషన్ నిర్వాహకులు నేర్పిస్తున్నారు.నేలలోని అమ్ముకు తడిసిన ఆ బంతుల్లోని విత్తనం మొలకెత్తడం ప్రారంభిస్తుంది. మొక్క వేర్లు వాటంతటకి అవే భూమిలోకి వెళ్లాయి. ఇలా స్టూ మెంట్సే చేత సీడ్ బాల్ను తయారు చేయించడం ద్వారా ప్రకృతిపై అవగాహన కలగడంతో పాటు చెట్ల పెంపకంపై ఇష్టాన్ని పెంచుతున్నారు.

పర్యావరణ రక్షణకు కృషి

రకరకాల ఔషధ, పండ్ల మొక్కల విత్తనాలను సేకరించి వాటిని మట్టి, పేడతో కలిసి సీడ్బాలు తయారుచేస్తున్నాం. ఖాళీ ప్రదేశాలు, చెరువుగట్లు, ఫారెస్ట్ భూముల్లో వీటిని పెంచుతున్నాం. చెట్లుచేమలు బాగా పెరిగితే కోతులు, ఇతర జంతువులు సుభిక్షంగా ఉంటాయని టీచర్లు చెప్పారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా అని అంటున్నారు.

చంద్రశేఖర్ టీచర్ సేవార్ధం ఫౌండేషన్ నిర్వాహకుడు.

ఉష్ణోగ్రతలు పెరగడం,భూగర్భజలాలు తగ్గిపోతుండడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల పై స్టూడెంట్స్ కు చెట్ల పెంపకమే తగిన పరిష్కారమని చూపించేందుకు సీడిల్స్, తయారీకి శ్రీకారం చుట్టాం. దీంతో స్టూడెంట్స్ లో సృతనాత్మకతతో పాటు మానసిక ఉల్లాసం పెరిగి పర్యావరణంపై మమకారం పెరుగుతుంది.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి.

డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
నిజాంపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాసరావు.



ప్రభాత సూర్యుడు మెదక్ ప్రతినిధి :- పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం నిజాంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని, సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య అప్లికేషన్లలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. షీ టీమ్స్ ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో 'పోలీస్ అక్క' కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ పోలీసు అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కళాబృందాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అవినీతికి పాల్పడితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో సీఐలు సైదా, సందీప్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వృషకర్మ.. నాగచైతన్య మార్కెట్ ఏ లెవెల్లో పెరిగిందంటే..

లేటెస్ట్ సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను దిల్ రాజుకు చెందిన ఎస్వీసీ రిలీజ్ రూ.45 కోట్లకు తీసుకుంది. నాగచైతన్య కెరీర్‌కు 'తండేల్' ఎంత పెద్ద బూస్ట్ ఇచ్చిందో ఇప్పుడు ఆయన కొత్త సినిమా బిజినెస్ చూస్తే అర్థమవుతోంది. గతంలో చైతూ సినిమాల థియేట్రికల్ రైట్స్ ఒక రేంజ్‌లో ఉంటే ఇప్పుడు అంతకుమించి అనేలా ఉన్నాయి. 'వృషకర్మ' కోసం డిస్ట్రిబ్యూటర్లు భారీ డీల్స్ ఇచ్చేందుకు ముందుకొస్తున్నారు. ముఖ్యంగా దిల్ రాజు ఈ సినిమా కోసం చేస్తున్న డీల్ టాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి పెంచుతోంది.



నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక ప్రీరిలీజ్ బిజినెస్ చేస్తున్న సినిమాగా 'వృషకర్మ' నిలుస్తోంది. లేటెస్ట్ సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులను దిల్ రాజుకు చెందిన ఎస్వీసీ రిలీజ్ రూ.45 కోట్లకు తీసుకుంది. ఇందులో రూ.40 కోట్లు నాన్‌రిఫండబుల్ కాగా, మిగిలిన రూ.5 కోట్లు రిఫండబుల్ ఒప్పందంలో భాగంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. నిజానికి 'తండేల్'కు ముందు నాగచైతన్య మార్కెట్ పరిస్థితి వేరు. చందూ మొండేటి దర్శకత్వంలో వచ్చిన 'తండేల్' వంద కోట్లకు పైగా వసూళ్లతో చైతూ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది.ఆ విజయం తర్వాత ఆయన ఎంచుకున్న 'వృషకర్మ' బడ్జెట్, మేకింగ్, బిజినెస్ అన్నింటిలోనూ మరో మెట్టు పైకి వెళ్లింది. పైగా థియేట్రికల్ బిజినెస్ ఒక్కటే కాదు. 'వృషకర్మ' డిజిటల్, శాటిలైట్ హక్కులను ప్రముఖ సంస్థ భారీ ధరకు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. నాగచైతన్య కెరీర్‌లో నాన్ థియేట్రికల్ పరంగా కూడా ఇదే అతిపెద్ద డీల్‌గా చెబుతున్నారు. ఇప్పుడు మొత్తంగా విడుదలకు ముందే ఇండస్ట్రీలో 100 కోట్లకు పైగా బిజినెస్ చేసే హీరోగా నాగచైతన్య రేంజ్ మారుతోంది. 'విరూపాక్ష'తో బ్లాక్‌బస్టర్ అందుకున్న కార్తీక్ దండు ఈ సినిమాకు దర్శకుడు కావడం మరో పెద్ద ప్లస్. మైథలాజికల్ అంశాలతో కూడిన అడ్వెంచర్ థ్రిల్లర్‌గా 'వృషకర్మ'ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. నాగచైతన్య లుక్, ఇప్పటివరకు విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. భారీ సెట్స్, వీఎఫ్ఎక్స్‌తో కొత్త ప్రపంచాన్ని చూపించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. డిసెంబర్ 4న 'వృషకర్మ' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు రాష్ట్రాల్లో మంచి థియేట్రికల్ నెట్‌వర్క్ ఉన్న దిల్ రాజు ఇప్పుడు కర్ణాటక హక్కులను కూడా తీసుకోవడంతో రిలీజ్ ప్లానింగ్‌కు అదనపు బలం దొరికింది. ముఖ్యంగా 'తండేల్' తర్వాత నాగచైతన్య సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనే ఆసక్తి ఉంది. ఇప్పటివరకు లవ్ స్టోరీలు, ఫ్యామిలీ సినిమాలతో ఎక్కువ విజయాలు అందుకున్న చైతూ ఈసారి భారీ మైథలాజికల్ అడ్వెంచర్‌తో వస్తున్నారు. ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇప్పటికే కెరీర్ లో టాప్ రికార్డులు అందుకున్న చైతన్యకు బాక్సాఫీస్ దగ్గర కూడా మరో బిగ్ ఓపెనింగ్స్ దక్కుతాయని అర్థమవుతుంది.

'కింగ్' బ్లడ్ బాత్ ప్రేమతో!



ఇటీవలి కాలంలో భారీ రక్తపాతం, క్రూరత్వంతో కూడుకున్న యాక్షన్ సినిమాలు ప్రజల ముందుకు వస్తున్నాయి. ఇటీవలి కాలంలో భారీ రక్తపాతం, క్రూరత్వంతో కూడుకున్న యాక్షన్ సినిమాలు ప్రజల ముందుకు వస్తున్నాయి. యానిమల్, కిల్, మార్కో, మిర్జాపూర్, దురంధర్ .. ఇవన్నీ బ్లడ్ బాత్ కు సంబంధించిన జానర్ లో పీక్స్ చూపించాయి. చూస్తుంటే ఇప్పుడు కింగ్ ధోరణి కూడా అందుకు మినహాయింపుగా కనిపించడం లేదు. అతడు ఒక కాజ్ కోసం బ్లడ్ బాత్ కి వెనకాడడని తాజాగా రిలీజైన కింగ్ పోస్టర్ చూడగానే అర్థమవుతోంది.. దీనిని బట్టి ఇప్పటివరకూ వచ్చిన బ్లడ్ బాత్ సినిమాలను కింగ్ ఫాలో అవుతున్నాడా? అనే సందేహాలు కలగక మానవు. సిద్ధార్థ్ ఆనంద్ లాంటి ట్యాలెంటెడ్ డైరెక్టర్ పఠాన్ తర్వాత షారూఖ్ ని ఈ తరహా బ్లడ్ బాత్ సినిమాలో చూపించాలనుకున్నారా? అనే కోణంలో విశ్లేషిస్తూ షారూఖ్ కూడా అదే మాయలో పడిపోయాడా? అనేది ఎనలైజ్ చేస్తూ 5 పేరాగ్రాఫ్స్ ఆర్టికల్ ఈ కింది ఇన్ పుట్స్ వాడుకుని రాయండి.. బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక యాక్షన్ థ్రిల్లర్ చిత్రం -కింగ్- కి సంబంధించిన ఒక సంచలనాత్మక పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పోస్టర్‌లో షారుఖ్ ఖాన్ ముఖంపై రక్తం చారలు, గాయాలు, చేతిలో గన్ పట్టుకున్న రగ్గడ్ లుక్‌తో పాటు నోటి మధ్యలో ఎర్రటి గులాబీ పువ్వును కరుచుకుని కనిపిస్తున్నారు. --ఖాతీల్ నహీ.. ఆషిక్ హూన్...-- (నేను హంతకుడిని కాను.. ప్రేమికుడిని...) అనే క్యాప్షన్‌తో రొమాన్స్, వైలెంట్ యాక్షన్ కాంబినేషన్‌లో ఈ లుక్‌ను డిజైన్ చేశారు. ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌తో పాటు ఆయన కుమార్తె సుహానా ఖాన్ ఒక కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. వీరిద్దరూ కలిసి పూర్తి స్థాయిలో వెండితెరను షేర్ చేసుకున్న మొదటి చిత్రం ఇది కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఇందులో పవర్‌ఫుల్ విలన్ పాత్రలో అభిషేక్ బచ్చన్ కనిపిస్తుండగా.. నటి దీపికా పదుకోణే ఒక ప్రత్యేకమైన పాడిగించిన అతిథి పాత్రలో అలరించనున్నారు. పఠాన్ వంటి ఆల్ టైమ్ బ్లాక్‌బస్టర్ తర్వాత షారుఖ్ ఖాన్ - సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో -కింగ్- పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వార్, పఠాన్, ఫైటర్ చిత్రాలతో యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన సిద్ధార్థ్ ఆనంద్ ఈ చిత్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో, సరికొత్త కథనంతో రూపొందిస్తున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, మార్ఫ్లిక్స్ పిక్చర్స్ పతాకాలపై గౌరీ ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్, మమతా ఆనంద్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం విదేశీ స్టంట్ కొరియోగ్రాఫర్ల పర్యవేక్షణలో భారీ యాక్షన్ సీక్వెన్సులను ప్లాన్ చేశారు. లండన్, యూరప్‌లోని పలు సుందరమైన - అడ్వెంచరస్ లొకేషన్లలో ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. ఈ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2026 డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.

ప్రేమ, పెళ్లి పుకార్లపై సుడిగాలి సుధీర్‌ని కడిగేసిన సత్తి..!

సుధీర్ 'గోట్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా బిత్తిరి సత్తితో ఇంటర్వ్యూ పాల్గొన్నాడు. ఆ ఇంటర్వ్యూలో హీరోయిన్ దివ్య భారతి కూడా పాల్గొన్నారు. తెలుగు బుల్లి తెర ప్రేక్షకులకు సుడిగాలి సుధీర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బుల్లి తెరపై ఆకాశమే హద్దు అన్నట్లుగా ఎదిగిన సుధీర్ సినిమాల్లోనూ తన అదృష్టంను పరీక్షించుకుంటున్నాడు. సినిమాల్లో ఇప్పటి వరకు లక్ కలిసి రాలేదు. అయినా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాడు. హీరోగా సుధీర్ నటించిన 'గోట్' సినిమా విడుదలకు రెడీ అయింది. చాలా కాలం క్రితమే ఈ సినిమా ప్రారంభం అయినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వచ్చింది. ఈ ఏడాది ఉంటుందా లేదా అనే అనుమానాల మధ్య ఇటీవలే సినిమా విడుదల తేదీని ప్రకటించారు. నవంబర్ 12న తెలుగు ప్రేక్షకుల ముందుకు థియేటర్ల ద్వారా రాబోతున్న గోట్ ప్రమోషన్ లో సుధీర్ హీరోయిన్‌తో కలిసి పాల్గొంటున్నాడు. ఈ సందర్భంగా సుధీర్ పలు ఆనక్తికర విషయాలను మీడియాతో షేర్ చేసుకోవడం, ఇంటర్వ్యూల్లో సినిమాలకు సంబంధించిన విషయాలు మాత్రమే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం పంచుకోవడం చేస్తున్నాడు. లో హీరోయిన్ దివ్య భారతి కూడా పాల్గొన్నారు. బిత్తిరి సత్తి ఇంటర్వ్యూలో ప్రశ్నలు ఫన్నీగా, అందరినీ ఆకట్టుకునే విధంగా అడుగుతూ ఉంటాడు. ఎవరూ అడగని విషయాలను కూడా జోక్‌గానే బిత్తిరి సత్తి అడుగుతూ, సిల్లీగా జోకులు వేస్తూ, గెస్ట్‌ల నుంచి రాబట్టాల్సింది రాబడుతూ ఉంటాడు. సుధీర్ టీవీల్లో ఎక్కువగా కనిపిస్తాడు కానీ, పర్సనల్ లైఫ్ గురించి ఎక్కువగా బయటకు రానివ్వడు. సుధీర్ కి పెళ్లి అయిందనే ప్రచారం ఉంది. కానీ అది నిజం కాదు. ఆ విషయాన్ని కూడా సుధీర్ బయటకు వచ్చి ఇంతకు ముందు చెప్పిన దాఖలాలు లేవు. ఎట్టకేలకు బిత్తిరి సత్తి ఇంటర్వ్యూలో సుడిగాలి సుధీర్ తన రిలేషన్‌షిప్స్ గురించి స్పందించాడు. బిత్తిరి సత్తి జోక్ చేస్తున్నట్లుగానే చేస్తూ సుధీర్ ను కడిగేసినట్లుగా ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సుధీర్ పెళ్లి వార్తలు... బిత్తిరి సత్తి పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు, యాంకర్‌తో ప్రేమలో ఉన్నావా అంటూ ప్రశ్నించిన సమయంలో సుధీర్ మాట్లాడుతూ... పెళ్లి గురించి ఎలాంటి ఆలోచన లేదు. ప్రస్తుతం సోలో లైఫ్ ను హ్యాపీగా సాగిస్తున్నాను. దీన్ని కాంప్లికేట్ చేసుకోవాలి అనుకోవడం లేదని సుధీర్ అన్నాడు. పెళ్లి అనే థాట్ వస్తేనే భయం వేస్తుంది అన్నట్లుగా ఫన్నీ కామెంట్స్ చేశాడు. మొత్తానికి సుధీర్ సోలోగానే ఉన్నాను, పెళ్లి ఆలోచన ప్రస్తుతానికి లేదు అని తేల్చి చెప్పాడు. అయితే సుధీర్ ఫ్యామిలీ మెంబర్స్ మాత్రం పెళ్లి విషయమై చాలా ఒత్తిడి చేస్తున్నారట. సుధీర్ ఎవరినో ఒకరిని పెళ్లి చేసుకోవాల్సిందే అంటూ గొడవ చేస్తున్నారట. ఈ విషయాన్ని ఆయన స్నేహితులు రామ్ ప్రసాద్, గెటప్ శ్రీనులు చెబుతూ ఉంటారు. కానీ గతంలో పెళ్లి నిశ్చితార్థం జరిగి క్యాన్సల్ కావడంతో మళ్లీ పెళ్లి విషయమై ఆయన ఆసక్తి చూపడం లేదని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. మరో వైపు రష్మి గౌతమ్ సైతం పెళ్లి విషయమై ఎలాంటి క్లారిటీ ఇవ్వక పోవడంతో బుల్లితెర ప్రేక్షకులు వీరిద్దరూ పెళ్లి చేసుకుంటే బాగుంటుంది కదా అంటున్నారు. కానీ ఇద్దరూ మంచి స్నేహితులుగా మాత్రమే ఉంటామని ప్రకటించారు. వేదవ్యాస్ దర్శకత్వంలో గోట్ మూవీ... ఇక సుధీర్ గోట్ సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాకు వేదవ్యాస్ ఆకుల దర్శకత్వం వహించాడు. సుధీర్ ను మాస్ అండ్ క్లాస్ లుక్‌లో చూపించబోతున్నట్లుగా దర్శకుడు చెబుతున్నాడు. విభిన్నమైన నేపథ్యంలో రూపొందిన సినిమా కావడంతో తప్పకుండా ప్రేక్షకులను మెప్పిస్తుందని యూనిట్ సభ్యులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. బుల్లి తెరపై స్టార్‌డం కసబర్చుతున్న సుధీర్ కి మంచి కథ పడటం లేదు. మంచి కంటెంట్‌తో సినిమా చేస్తే కచ్చితంగా వెండి తెరపై కూడా సుధీర్ సూపర్ హిట్ కొట్టి, స్టార్‌డం దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి. మరి గోట్ తో అయినా సుధీర్ కి ఆ స్టార్‌డం దక్కేనా, ఇప్పటి వరకు దక్కని ఆ కమర్షియల్ హిట్ దక్కేనా చూడాలి. హీరోగా సుధీర్ చేస్తున్న సినిమాలు నిరాశ పరుస్తుండటంతో, ఆయన కమెడియన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సినిమాలు చేయాలని కొందరు అంటున్నారు. కానీ సుధీర్ మాత్రం హీరోగానే సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాడు. గోట్ ఫలితంను బట్టి సుధీర్ ఫ్యూచర్ మూవీ ప్లాన్స్ ఉంటాయేమో చూడాలి.



మృణాల్ దీపావళి మెరుపులు విరుపులు

మృణాల్ అందమైన ఎక్స్ ప్రెషన్స్ కి తగ్గ డిజైనర్ లుక్ ఇది. అధునాతన శైలికి రాయల్ అలగెన్స్ జోడిస్తే ఎంత బావుంటుందో ఈ ఫోటోషూట్ చెప్పకనే చెబుతోంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ తనదైన అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి మృణాల్ ఠాకూర్, తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న -దివాళీ ఎడిషన్- ఫొటోషూట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దీపావళి సందర్భంగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ ఫొటోలలో మృణాల్ నలుపు రంగు శారీ ధరించి రాయల్ అండ్ క్లాసీ లుక్‌తో కనిపించారు. క్లాసిక్ శైలికి ఆధునిక స్పర్శను జోడిస్తూ ఆమె ఇచ్చిన స్టిల్స్ నెటిజన్లను ఎంతగానో అలరిస్తున్నాయి. ఈ రాయల్ అండ్ ఎలిగెంట్ లుక్ వెనుక ఒక పెద్ద స్టైలింగ్ టీమ్ పనిచేసింది. -ఇత్రు- బ్రాండ్‌కు చెందిన నల్లటి డిజైనర్ శారీలో మృణాల్ మెరిసిపోగా.. ఈ లుక్‌ను అంజలి-స్నేహల్ అత్యంత ఆకర్షణీయంగా స్టైల్ చేశారు. దానికి తగినట్లుగా -బెస్పోక్ ఓజెల్స్- హ్యాండ్‌బ్యాగ్, -అపరాజిత తూర్- ఫుట్‌వేర్‌ను మ్యాచ్ చేశారు. మేకప్ ఆర్టిస్ట్ మిస్ బ్లెండర్, హెయిర్ స్టైలిస్ట్ దీపాలి దేవకర్ , శారీ డిజైనర్ శిల్పా ఈ బ్యూటీని దేవకన్యలా తీర్చిదిద్దగా, విధి గోధా తన కెమెరాతో ఈ అందమైన ఫోటోలను బంధించారు. సాధారణంగా పండుగల సమయాల్లో ఎరుపు, పసుపు వంటి సాంప్రదాయ రంగులను ఎంచుకుంటారు.. కానీ మృణాల్ మాత్రం నలుపు రంగు శారీని ఎంచుకుని సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు. మృణాల్ అందమైన ఎక్స్ ప్రెషన్స్ కి తగ్గ డిజైనర్ లుక్ ఇది. అధునాతన శైలికి రాయల్ అలగెన్స్ జోడిస్తే ఎంత బావుంటుందో ఈ ఫోటోషూట్ చెప్పకనే చెబుతోంది. ఈ ఫోటోలకు ఇంటర్నెట్ లో స్పందన అద్భుతం. శోభిత ధూళిపాళ, ప్రగ్యా వంటి తోటి నటీమణులు ఈ లుక్‌పై ప్రశంసలు కురిపించగా.. నెటిజన్లు --బ్లాక్ శారీలో మృణాల్ దేవతలా ఉందంటూ-- కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సీతా రామం, హాయ్ నాన్న సహా పలు చిత్రాల్లో అద్భుత నటనాభినయంతో కట్టి పడేసిన మృణాల్ మరిన్ని తెలుగు చిత్రాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాలు, వెబ్ సిరీస్ లతో మెప్పించేందుకు తన వంతు ప్రయత్నాల్లో ఉంది.నటి మృణాల్ ఠాకూర్ 2026 సంవత్సరంలో వరుస సినిమాలతో థియేటర్లు- ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో సందడి చేస్తున్నారు. ఈ ఏడాది డేవిడ్ ధావన్ దర్శకత్వంలో వరుణ్ ధావన్- పూజా హెగ్డేలతో కలిసి నటించిన రొమాంటిక్ కామిడీ చిత్రం -హై జవానీ తో ఇష్క్ హోనా హై- థియేటర్లలోకి వచ్చి అలరించింది. అలాగే అడివి శేష్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ద్విభాషా చిత్రం -డెకాయిట్: ఏ లవ్ స్టోరీ- లోనూ, రొమాంటిక్ డ్రామా -దో దివానే షెహర్ మే- లోనూ కీలక పాత్రలు పోషించారు. వీటికి తోడు హుమా ఖురేషీతో కలిసి నటించిన మోస్ట్ అవేటెడ్ క్రైమ్ డ్రామా మూవీ -పూజా మేరీ జాన్- 2026 అక్టోబరులో జీ5లో నేరుగా విడుదలై మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఆమె కొన్ని నూతన తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అల్లు అర్జున్ రాకాలోను మృణాల్ నటిస్తోందని గుసగుసలు వినిపించాయి.



'వారణాసి'లో ఇదొక్కటే బాలన్స్..

అది కూడా మహేష్ తోనే!

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా గ్లోబల్ దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి కలయికలో చేస్తున్న భారీ చిత్రం 'వారణాసి' కోసం అందరికీ తెలిసిందే. ఎనలేని హైప్ ఉన్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు వస్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమా షూట్ కేవలం 10 రోజులు మాత్రమే బాకీ ఉన్నట్టు మొన్నామధ్య జక్కన్న రివీల్ చేశారు. సినిమా వార్తలు ఇది కూడా పూర్తి చేస్తే సినిమా ముగిసినట్టే. అయితే అసలు ఈ 10 రోజుల షూట్ ఏంటి? అనేది ఇప్పుడు రివీల్ అయ్యింది. మేకర్స్ ఈ 10 రోజుల షూట్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు తాలూకా ఎంట్రీ సీక్వెన్స్ ని తెరకెక్కించనున్నారని తెలుస్తుంది. మరి రాజమౌళి సినిమాలో హీరో ఎంట్రీ సీక్వెన్స్ అంటే మామూలు లెవెల్లో ఉండదు.ఇక ఈసారి మహేష్ లాంటి బిగ్ స్టార్ కి ఎలాంటి సీక్వెన్ స్ని డిజైన్ చేసారో చూడాలి. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది ఏప్రిల్ 7న సినిమా విడుదల కానుంది.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryuduedtor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555